తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
25 జనవరి 2025
పేజీలు : 08

## బడి బయటి పిల్లల సర్వే నిర్వహిస్తున్న సిఆర్‌పిలు



**కోహెడ, జనవరి 25, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న బడి బయటి పిల్లల గుర్తింపు ప్రక్రియలో భాగంగా శనివారం మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు జనవరి 10వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి రాళ్ల బండి పద్మయ్య అన్నారు. సర్వేలో భాగంగా ఎలిమెంటరీ స్థాయి 6-14 సంవత్సరాలు సెకండరీ స్థాయి 15-19 సంవత్సరాలు వలస కార్మికుల పిల్లల గుర్తింపు అనే మూడు విభాగాలలో బడి బయటి పిల్లలను గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు వివిధ గ్రామాలలో అలాగే ఇటుక బట్టీల వద్ద ఉన్న

7లో..

## ప్రజా పాలన గ్రామసభలు విఫలమే

- లబ్ధిదారులను సెలెక్ట్ చేయని గ్రామసభలెందుకు..?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనా..?
- కాచ్ వార్ గ్రామ మాజీ ఎంపిటిసి గవినోళ్ల బలరాం రెడ్డి



**మక్తల్, జనవరి 25, (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల పేరుతో గ్రామ సభలను నిర్వహించి, లబ్ధిదారులను సెలెక్ట్ చేయని గ్రామ సభ లెందుకని, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనా అని కాచ్ వార్ మాజీ ఎంపీటీసీ గవినోళ్ల బలరాంరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా గ్రామ సభలను నిర్వహిస్తూ ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి, ఆ పేర్లను మాత్రమే చదువుతున్నారని, గ్రామానికి ఎందరు లబ్ధిదారులను సెలెక్ట్ చేశారో చెప్పకుండానే, ఆలిస్టును కాంగ్రెస్ నాయకులకు అప్పజెప్పడంతో..వారు డబ్బులు ఇచ్చిన అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తు న్నారని ఆయన మండిపడ్డారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ సరిగా చేయకుండా రైతు బంధు వెయ్యకుండా రైతులను మోసం చేసిందని, గుంట భూమిలేని కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి కొర్రీలు పెడుతుందని మండిపడ్డారు. గ్రామసభలలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా.. కాంగ్రెస్ నాయకులకే పెత్తనం అప్పజెప్తున్నారని ఆరోపించారు. ఈ తతంగానంత ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## వాడి వేడిగా సదాశివపేట పురపాలక సంఘం చివరి సర్వసభ సమావేశం



7లో..

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవర్ధన్ సాగర్




7లో..

## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు

- ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు
- 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు ఖచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమ ర్యాలీ ని స్థానిక పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద శనివారం జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా స్టేడియంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది, ఎలాంటి అవాంఛనీయ

7లో..

# ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు : కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 25, (జనం సాక్షి):** భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుంచి సత్య నారాయణ చౌరస్తా వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు-మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తర్వాత సత్య నారాయణ చౌరస్తాలో విద్యార్థులంతా మానవ హారం నిర్వహించారు. ఆర్డీవో రామచందర్ నాయక్ ర్యాలీ లో పాల్గొన్న వారందరిచేత ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటరుగా నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. 2023,2024 సంవత్సరాలలో ఎన్నికల ప్రక్రియ కొనసాగిందన్నారు. ప్రతీ సంవత్సరం జిల్లాలో స్పెషల్ సమ్మర్ రివిజన్ నిర్వహించి చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించి, కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే 90 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న యువతి, యువకులకు కలెక్టర్ ఓటరు గుర్తింపు కార్డులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈవో జ్యోతి, డిఆర్డిఓ మొగులప్ప, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, డిఇఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, సిఐ శివ శంకర్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగిశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







# ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**కోహెడ, జనవరి 25, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నమూనా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ప్రేసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ తదితర సిబ్బందిగా విద్యార్థినీ, విద్యార్థులను నియమించారు. నమూనా ఓటింగ్ పత్రాలు రూపొందించి మిగతా విద్యార్థులు ఓటింగ్ వేశారు. విద్యార్థులకు ఎన్నికల నియమావళి పట్ల ఉండాల్సిన అవగాహనను కల్పించారు. విద్యార్థులు పోలీస్ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. విద్యార్థులచే మెడికల్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆశోద శైలజ కరస్పాండెంట్ డా.ఆశోద అంజయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చదువు, క్రీడల్లో రాణిస్తున్న కోటకొండ కిరణ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 25, (జనంసాక్షి):** చదువు, క్రీడల్లో రాణిస్తు నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన కిరణ్ అందరి మన్ననలు పొందుతున్నారు. కిరణ్ వికారాబాద్ జిల్లా పాలిటెక్నిక్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. కళాశాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించారు. ఆ ఆటలో తన అద్భుత ఆటతీరును ప్రదర్శించి జిల్లాస్థాయి రెండవ విజేతగా నిలిచాడు. చదువుతోపాటు క్రీడల్లో రాసిస్తున్న ఆ విద్యార్థి కిరణ్‌ను వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించి గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మిగతా విద్యార్థులకు సూచించారు.

# అనుమతులేని ఫిల్టర్ వాటర్‌లపై నిర్వహకులపై చర్యలు తీసుకోవాలి

◆ ఎలిగేండ్ల వెంకటేష్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు ఫిల్టర్ వాటర్ నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిషనర్ సునీతకు వినతి పత్రం సమర్పించారు. ఫిల్టర్ వాటర్ నిర్వహిస్తున్న వారు ఏ ఒక్కరు కూడా నాణ్యత పాటించడం లేదన్నారు. అధికారులు పరిశీలించి, తనిఖీలు చేసి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, మద్దూరు మండల అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా సభ్యులు సంద వెంకటేష్ పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డేకు పటిష్ట బందోబస్తు




**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందాము, పోలీస్ జాగిలలతో నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, జనసామర్థ్యం గల ప్రదేశాలలో బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా డీఎస్పీ ఎన్ లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం : ఎమ్మార్వో సరిత

◆ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ



**నంగునూరు, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం అని నంగునూరు తహశీల్దార్ జి.సరిత అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నంగునూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ లక్ష్మప్ప, ఎంఈఓ దేశిరెడ్డి, ఎస్సై అసీఫ్‌తో కలిసి పాల్గొని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద విగ్రహం వరకు విధ్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి... మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జనవరి 1వరకు 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందని తహశీల్దార్ సరిత చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్, గిర్ధావర్ లు 1లింగం, జయసూర్య, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

◆ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్



**పెబ్బేరు, జనవరి 25, (జనంసాక్షి):** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామి కమిషనర్ గణేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు అనేది ఒక వజ్రాయుధం అని ప్రతి ఒక్కరు నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ యొక్క అమూల్యమైన ఓటును సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలన్నారు. తదనంతరం మున్సిపల్ సిబ్బంది చేత ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, ఎల్ల స్వామి సామాజికవేత్త ఏ బి జె సత్యం సాగర్, నాయకులు ఎద్దుల సాయినాథ్, మున్సిపల్ సిబ్బంది, బురాన్, కృష్ణయ్య, యోగేశ్వర్, వార్డు ఆఫీసర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఓటరు జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ



**శ్రీరంగాపూర్, జనవరి 25, (జనంసాక్షి):** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్క రించుకొని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అదేశం మేరకు ప్రతి పౌరుడికి ఓటు హక్కు గాని ప్రాముఖ్యత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క విలువ తెలిపి అవేర్నెస్ సదస్సును శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో15వ జాతీయ ఓటర్ల దినోత్సవం మండల తాసిల్దార్ మురళి గౌడ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటుగా నమోదు చేసుకోవాలని ఓటును మద్యానికి డబ్బులకు అమ్ముకోవద్దని ఓటు పవిత్రమైనది ఓటు బుల్లెట్ కంటే ప్రమాదకరమైనదని అట్టి ఓటును సరైన విధంగా వినియోగించుకోవాలని తాసిల్దార్ మురళి గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళి గౌడ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆర్ఐ రాధాకృష్ణ పోలీస్ సిబ్బంది జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రిపబ్లిక్ డే ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ ఎన్.లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 25, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో నీజిల్లా పోలీస్ పారాడ్ మైదానంలో 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డీఎస్పీ ఎన్ లింగయ్య శనివారం పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అవసరమైన తాగునీరు, తదితర ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సాయుధ పోలీస్ బలగాల పరేడ్‌ను, పరేడ్ గ్రౌండ్లో బందోబస్తు ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఆర్ ఐ.నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ర్యాలీ ప్రారంభించిన ఎంజెఆర్



**ఉర్కొండ, జనవరి 25, (జనంసాక్షి):** మండలంలోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముచ్చర్లపల్లి గ్రామంలో శకతోత్సవానికి బయలుదేరిన ర్యాలీని బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలకు వెళ్లాలని క్షేమంగా వెళ్లి శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని రావాలని సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, ఓర్సు ఆంజనేయులు, శివరాం రెడ్డి, విజయ్ యాదవ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ గీతా విద్యార్థులకు జిల్లా స్థాయి బహుమతులు



**తూప్రాన్, జనవరి 25, (జనంసాక్షి):** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 23న నిర్వహించిన చిత్రలేఖనం, పాటల పోటీలలో తూప్రాన్ గీతా విద్యార్థులు జిల్లా స్థాయి బహుమతులు సాధించినట్లు గీత స్కూలు కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. చిత్రలేఖనం పోటీలో బి. వైష్ణవి (తొమ్మిదవ తరగతి) తృతీయ బహుమతి పాటల పోటీలో కె.సాయి మణికంఠ (ఎనిమిదవ తరగతి) తృతీయ బహుమతి సాధించారు జిల్లా కేంద్రంలో ఎన్నికల ర్యాలీ అనంతరం ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బహుమతులను అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ప్రిన్సిపాల్ వెంకట కృష్ణారావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేద్దాం

◆ విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్



**కల్వకుర్తి, జనవరి 25, (జనంసాక్షి):** ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేద్దాం అని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్య కల్వకుర్తి పట్టణ మండల మహిళ యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటీలో ఉంటానన్నారు. ప్రధాన లక్ష్యం మెరుగైన నాణ్యమైన విద్య వైద్యం ఆర్యవైశ్యులకు అందించాలని సంకల్పంతో తాను ప్రయత్నిస్తున్నట్లు మిడిదొడ్డి శ్యామసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మహాసభ రాష్ట్ర కార్యదర్శి విసనకర్రల చంద్రకుమారు, నాగర్ కర్నూలు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, వంగూరు అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఉన్నారు.

### అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

కల్వకుర్తి మండల పట్టణ మహిళా యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షునిగా గంధం ప్రసాద్. కార్యదర్శిగా జూలూరు వెంకటేష్. కోశాధికారిగా ఆకుతోట రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండూరు కృష్ణయ్యలను మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ మహాసభ అధ్యక్షునిగా వాసా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సంబు ముత్యాలు, కోశాధికారిగా జూలూరు వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గార్లపాటి శ్రీనివాస్ లతో జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా విభాగం అధ్యక్షురాలుగా మౌనిక, ప్రధాన కార్యదర్శిగా రాణి, కోశాధికారిగా రమాదేవి లతో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. యువజన విభాగం అధ్యక్షునిగా సంభూతరుణ్, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, కోశాధికారిగా రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నితిన్ కుమార్‌లతో జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్ ప్రమాణస్వీకారం చేయించారు. వారితోపాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘమ అభివృద్ధికి వైశ్యుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఇచ్చి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప, వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

◆ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట్, జనవరి 25, (జనంసాక్షి):** అరులైన వారందరికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని బల్కంచేల్క తండా గ్రామపంచాయతీ పరిధి మూడ్ జమినీ భాయికి కళ్యాణ లక్ష్మి పథకం సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అలాగే అర్హులుగా ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని, ఎవరు కూడా అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ చావాన్, రఘుపతి రెడ్డి, రాధా కిషన్, ప్రవీణ్ గౌడ్, శ్రీను, సంగయ్య, కిష్టయ్య, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఘనంగా స్వయంభుని జాతర ఉత్సవాలు



**కొండపాక, జనవరి 25, (జనంసాక్షి):** ఆరోగ్య ప్రదాతగా విరాజుల్లుతూ భక్తుల కొంగుబంగారమై విలాసిల్లుతున్న దుద్దెడ శంబుదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజైన శనివారం అత్యంత కనుల పండుగగా జరిగాయి. ఉదయము స్వయంభునికి ఏకాదశ రుద్రవారా అభిషేకము, నిర్వహించినానంతరము అన్నాభిషేకం చేశారు. అనంతరం వేద బ్రాహ్మణుల మంత్రాచారాల మధ్య లక్ష్మీ గణపతి హెూమము, సుదర్శన హెూమం, రుద్రాహవనము నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్ర సవితా రాఘవరెడ్డి దంపతులు పూజా క్రతువులు నిర్వహించారు. ఆలయంలోని శంభూదేవునికి, భవాని మాతకు ప్రత్యేక అలంకారం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, నర్ర దేశాయిరెడ్డి, మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్, కోశాధికారి వద్దకొండ శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం, పెద్ది నరసయ్య, నాయకులు కాట రమేష్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దివ్యంగుల వినతి



**సంగారెడ్డి, జనవరి 25, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దివ్యంగులకు జిఓఎం.ఎస్ నెంబర్ 1, 2018 ప్రకారం 5 శాంతం రిజర్వేషన్లు కేటాయించాలని దివ్యంగుల జెఏసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ.ఓకి వినతి పత్రం అందచేసారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దివ్యంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కేటయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరుతూ జిల్లా దివ్యంగుల జెఏసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో పరమేష్‌కు వినతిపత్రం అందజేశారు. దివ్యంగుల జెఏసి కన్వీనర్ అమిదిపురం మహేష్ కుమార్, ఫోరమ్‌ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్రలు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోండి

◆ చేర్యాల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్



**చేర్యాల, జనవరి 25, (జనంసాక్షి):** వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగికి రైతు భరోసాకు 2025 జనవరి 1వ తేదీ వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు అర్హులని చేర్యాల మండల వ్యవసాయ అధికారి ఏఓ పులి భోగేశ్వర్ తెలిపారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు పెట్టుకోవడానికి అవసరమైన పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం ఈ పత్రాలను మీ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏఈఓకి సమర్పించాలన్నారు. గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంకు, అకౌంట్ నంబర్నెలలో ఏమైనా మార్పులు ఉంటే బ్యాంకు అకౌంట్ నెంబర్ మార్పు కావలసిన రైతులు దరఖాస్తు ఫారం నింపి సమర్పించాలని సూచించారు. గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని సూచించారు.

# చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

- అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత
- రాంపూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

**చేర్యాల, జనవరి 25, (జనంసాక్షి):** చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని అంగన్వాడి ఉపాధ్యాయులు బండ సుజాత పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్ దినోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ.. 2030 సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా చిన్నారులు ఒకటవ తరగతిలో చేరేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. అన్ని అభివృద్ధి క్షేత్రాలతో గరిష్ట ఫలితాలను సాధించడమే పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ) యొక్క సమగ్ర లక్ష్యం అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రం చిన్నారులను ఆకర్షించేలా రకరకాల బొమ్మలు వస్తువులతో అలంకరించారు. ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ గురించి, బాలింతలకు గర్భిణీ, బాలింతలకు స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు విద్యతో పాటు ఆటపాటల వలన పిల్లలలో శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సమతుల్య, నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యను కూడా అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులతో పాటు బాలింతలు, గర్భిణులు అంగన్ వాడీ కేంద్రాలను, మెడికల్ డిపార్ట్‌మెంట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్స్



**ఝరాసంగం, జనవరి 25, (జనంసాక్షి):** మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామ సమీపంలో గల నిమ్జ్ రహదారి వద్ద శనివారం స్థానిక ఎస్ఐ నరేష్ చొరవతో స్పీడ్ బ్రేకర్స్ వేయించారు. జహీరాబాద్ నుంచి ఝరాసంగంకు ప్రతి రోజు వాహనచోదకులు రాకపోకలు సాగిస్తుంటారు. నూతనంగా నిర్మించిన రోడ్డుపై ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు స్పీడ్ బ్రేకర్స్‌ను వేయిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాహన చోదకులు ఇరువైపులా చూసి రోడ్డును దాటలన్నారు.

# కొత్త పాస్ బుక్ దారులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**నర్సాపూర్, జనవరి 25, (జనంసాక్షి):** కొత్త పాస్ బుక్ దారులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.దీపిక తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకాన్ని 26వ తేదీ నుండి అమలు చేస్తుందని గత సంవత్సరం నుండి జనవరి 1-2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్ బుక్‌లు వచ్చిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఎన్రోల్మెంట్ ఫామ్, పట్టాదారు పాసుపుస్తకాలు జత చేసి సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి ఈ నెల 30వ తేదీ వరకు సమర్పించాలన్నారు. ఇంతక ముందు రైతుబంధు వచ్చిన రైతులు బ్యాంక్ వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదని అకౌంట్ నెంబర్ మార్చుకోవాలని అనుకునే వారు మాత్రం బ్యాంక్ వివరాలు సమర్పించాలన్నారు.

# జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా రంగవల్లి పోటీలు



**నర్సాపూర్, జనవరి 25, (జనంసాక్షి):** నర్సాపూర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో శనివారం జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆర్డీఓ మహిపాల్, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో మధులతలు పరిశీలించారు. విజేతలను 26న గనతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రకటిస్తామని ఉప తహసిల్దార్(ఎలక్షన్) ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ మహేష్, ఆర్ఐలు సిద్ధిరామరెడ్డి, ఫైసల్, మృణాలిని, జూనియర్ అసిస్టెంట్లు వసుంధర, విజయలక్ష్మితోపాటు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# 27న కబడ్డీ జట్టు ఎంపిక

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక పోటీలను ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి, నిర్వహణ కార్యదర్శులు తిరుపతి రెడ్డి, వెంకటప్పలు ఒక ప్రకటనలు తెలిపారు. ఫిబ్రవరి 4 వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆదిలాబాదులో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో నారాయణపేట జిల్లా తరఫున పాల్గొన నున్న క్రీడాకారుల ఎంపికలను నారాయణపేట మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 85 కిలోల లోపు బరువు ఉండాలని, తమ ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు వివరాలకు క్రింది నెంబర్ 9908933358, 9491489754లకు సంప్రదించాలని సూచించారు.

# పేదలకు అండ సీఎంఆర్ఎఫ్ నిధి



**ఝరాసంగం, జనవరి 25, (జనంసాక్షి):** అత్యవసరమైన పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానాలో చికిత్సలు పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని ప్యారవరం మాజీ సర్పంచ్ తనయుడు రాజ్ కుమార్ అన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సహకారంతో శనివారం మండల పరిధిలోని ప్యారవరం గ్రామాని చెందిన బేగరి అరుణ్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాణిక్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# దాతల సాయంతో ఆట వస్తువులను అందించిన తాసిల్దార్ అబ్దుల్ మన్నన్



**చిన్నశంకరంపేట, జనవరి 25, (జనంసాక్షి):** చిన్నారి పిల్లలు ఆటపాటలతో విద్యాభ్యాసం కొనసాగించాలన్న ఉద్దేశంతో దాతల సహాయంతో శనివారం మండల కేంద్రంలోని ఐదు అంగన్వాడి కేంద్రాలకు ఫ్రీ గిఫ్ట్ ను తాసిల్దార్ అబ్దుల్ మన్నన్ చేతుల మీదుగా అందించారు. తాసిల్దార్ మాట్లాడుతూ, చిన్నతనం నుండే విద్యార్థులు అంగన్వాడి కేంద్రాలకు చేరుకుంటున్నారని, వీరికి విద్యా బోధన చేయాలంటే ఆటపాటలతో అంగన్వాడి టీచర్ నేర్పవలసి ఉంటుండగా, చిన్నారులకు కావలసిన ఆట వస్తువులను గిఫ్ట్ రూపంలో దాతలు వడ్ల శ్రీధర్ చారీ, కమ్మరి మునీందర్ చారి, చిన్నారులకు అందించడం, సేవా భావం కలిగి ఉండడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇలాంటి వ్యక్తులే మరింత చిన్ననాటి నుండే సేవ కార్యక్రమాలు అలవర్చుకోవాలని సూచించారు. నాగమణి, మాలతి, నాగరాణి, ఆయా రేణుక, ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వజ్రం లాంటిది

- ఎమ్మార్వో రామకోటి



**ఉర్కొండ, జనవరి 25, (జనంసాక్షి):** సమాజంలోని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వజ్రం లాంటిదని ఎమ్మార్వో రామకోటి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ దినోత్సవం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుదే ముఖ్యమన్నారు. ఓటు హక్కుతో నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకుల తలరాతలను మార్చేది ఒకటే అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన ఆయుధమే తమ ఓటు అన్నారు. 18 ఏళ్ల యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ సీనయ్య, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ



**నర్సాపూర్, జనవరి 25, (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మహిపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. మీరు వేసే ఒక ఓటు ఐదు సంవత్సరాలు దేశ రాజకీయాలను, భవిష్యత్తును శాసిస్తోందని కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పురపాలక సంఘం చైర్మన్ దుర్గప్ప అశోక్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ లింగం, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శేషసాయి చారి, ఎల్లంకి కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌తో పాటు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వట్టెం వెంకన్న ఆలయంలో ఘనంగా లక్ష తులసి అర్చన

**బిజినేపల్లి, జనవరి 25, (జనంసాక్షి):** మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర షట్తిల ఏకాదశి పురస్కరించుకొని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనములతో శనివారం లక్ష తులసి అర్చన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి తెలిపారు. లక్ష తులసి అర్చన మహోత్సవాన్ని జడ్చర్ల వాస్తవ్యులు ముట పూర్ నాగేశ్వర్, మణెమ్మ దంపతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల నివారణ, రాజ్యక్షేమంగా ఉండాలనే సంకల్పంతో లక్షతులసి అర్చన చేపట్టినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉచిత అన్నదాన వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదస్వామి, ఈశ్వరయ్య, భాస్కరాచారి, చంద్రారెడ్డి, గుబ్బ సత్యనారాయణ, వికాస తరంగిణి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పరేడ్ రిహార్సల్స్, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, జనవరి 25, (జనంసాక్షి):** నేడు జరగబోయే గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పరేడ్ రిహార్సల్స్‌ను, ఏర్పాట్లను, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా వేడుకలకు వచ్చే అధికారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సాయుధ దళ డి.ఎస్పికి సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్‌గా ఆర్ఐ వెంకటేష్ వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,ఆర్. ఐలు వెంకటేష్, హరీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం



**బిజినేపల్లి, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు సామాన్యుడి చేతిలో ఉన్న వజ్రాయుధమని తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించ కొని ప్రజలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే విధంగా ప్రజల పక్షాన మాట్లాడే ప్రజా ప్రతినిధిని ఎన సన్నకోవడంలో ఓటుహక్కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురికాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా సరైన వ్యక్తికి ఓటు వేస్తే భవిష్యతు తరాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రవి కుమార్. ఆర్ఐ బాలరాజు, సీనియర్ అసిస్టెంట్ భారతిబాయి, ఎంఈఓ రఘునాథ్ శర్మ సిబ్బంది భగవంత్, రాఘవేందర్, రమేష్, మణెమ్మ, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు



**పెబ్బేరు, జనవరి 25, (జనంసాక్షి):** ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి కలెక్టర్ ఆవరణంలో జరిగిన ప్రజాస్వామ్యంలో ఓటర్ల భాగస్వామ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రథమ ద్వితీయ బహుమతులను గెలుపోదారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చేతుల మీదుగా కళాశాల ప్రధాన ఆచార్యులు, డా.వెంకట ప్రసాద్, రాజనీతి శాస్త్రం అధ్యాపకులు రమేష్, కృష్ణయ్యా, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్.. డా. వెంకట ప్రసాద్ బహుమతులు పొందిన విద్యార్థినిలు. కీర్తి శ్రీ తేజశ్విని పలువురు ప్రత్యేకంగా అభినధించారు.

# బలహీనవర్గాల అభ్యున్నతే బిజెపి లక్ష్యం

- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్



**మిడ్జిల్, జనవరి 25, (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే బిజెపి పార్టీ లక్ష్యమని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాణి పేట గ్రామంలో దళిత వాడలో పర్యటించి ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అణగారిన కులంలో పుట్టి పెరిగి ఎంతో పట్టుదలతో ఉన్నత చదువులను చదువుకొని భారతదేశానికి దిక్సూచిగా ఉన్న గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అందరికీ సమన్యాయం జరగాలంటే సమాన హక్కులు కల్పించాలని భావించి అది ఒక్క ఓటు హక్కు ద్వారానే సాధ్యమవుతుందని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తదని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని అది నమ్మవద్దని నన్ను వార్డు నెంబర్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా చేసిన పార్టీ బిజెపి అని అన్నారు. కావున మీరందరూ గమనించి రాబోయే ఎన్నికలలో పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీలకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, ఎ స్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

# రాజకీయ పదవుల్లో బీసీలకు మొండిచేయి

- గోదాం అగ్ని ప్రమాదంలో నోరు మెదపడం లేదు
- బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్




**పెబ్బేరు, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో బీసీలు మెజార్టీగా ఉన్నప్పటికీ రాజకీయ పదవుల్లో మొండిచేయి చూపిస్తున్నారని, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రంగా ఆరోపించారు. శనివారం పెబ్బేర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు వనం తిరుపతి యాదవ్ రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీలు చైతన్యవంతులని అయినప్పటికీ రాజకీయ పదవుల్లో మొండిచేయి చూపడం తగదన్నారు. పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై ప్రభుత్వ అధికారులు పోలీసులు నోరు మెదపడం లేదని, ఆరోపించారు. 8 కోట్ల విలువైన గన్ని బ్యాగులు దగ్ధమైనప్పటికీ విచారణను నీరుగార్చడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల సొమ్ముకు బాధ్యులు ఎవరని తమది రాజకీయ పార్టీ సిద్ధాంతం కాదని, అన్యాయం జరిగితే ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళనకు సిద్ధం అన్నారు. బీసీలను చైతన్య మిత్రులందరికీ భారీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు, జితేందర్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, ఆంజనేయులు, శివకుమార్గౌడ్, రామన్ గౌడ్, గౌతమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ గురుమూర్తిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా డిమాండ్




**వనపర్తి, జనవరి 25, (జనంసాక్షి):** సొంత భార్య మాధవిని కర్కషంగా హత్య చేసిన రిటైర్డ్ జవాన్ గురుమూర్తిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల డిమాండ్ చేశారు. మాధవి హత్యను ఖండిస్తూ శనివారం వనపర్తి జిల్లా ఇందిరా కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల మాట్లాడుతూ మీర్పేట్ ఘటన అత్యంత పాశవికమని, తన భార్య వెంకట మాధవిని హత్య చేసి మృత దేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్లో వేసి ఉడకబెట్టడం రాక్షస చర్యయని దుయ్యబట్టారు. అతను వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని, అగ్ని సాక్షిగా పెళ్ళాడిన భార్యను చంపిన సైకో గురుమూర్తికి ఉరి శిక్ష విధించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు సమాజంలో అవగాహన పెరగాలని, మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం మరింత కృషి చేయాలని కోరారు. నిరసనలో ఐద్వా వార్డ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సుమలత, లాలమ్మ, సభ్యులు అలివేల, జ్యోతి, పావని, అశ్విని, జమున, జయంతి, సోనీ, రాధ జీవన, జయమ్మ, సూగురమ్మ, పాల్గొన్నారు.

# మహాసభలకు బయలుదేరిన సిపిఎం నాయకులు



**మక్తల్, జనవరి 25, (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగసభకు సిపిఎం నాయకులు బయలుదేరి వెళ్లారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు. 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 25వ తేదీన సంగారెడ్డి పట్టణంలో పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ బహిరంగ సభకు మక్తల్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు, సిఆర్ గోవింద్ రాజ్, అశోక్, శివ, బ్యాగరీ నరసింహ, వాకిటి వెంకటయ్య, నరసింహ, సూర్య ప్రకాష్, నయీమ్ తదితరులు బయలుదేరారు.

# మా పొలాలకు దారెటు?



**మల్దకల్, జనవరి 25, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామ శివారులో భారత్ మాల 6 వే హైవే రోడ్డు వలన రైతులు తమ పొలాల బాట ఎలా వెళ్ళాలో అర్థం కాక తీవ్ర సతమతం అవుతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. అంతే కాక గతంలో ఉన్న బాటను తీసేసి బాట లేకుండా చేశారు.మా పొలాలుకి ఎలా వెళ్లాలో అని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉన్న బాటనీ కూడా అదేవిధంగా బాట ఉండేలాగా చేయాలని రైతులు తమ గొడును విన్నవించుకున్నారు. కాబట్టీ వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బాట ఉండేలాగా డ్రాప్‌లు కట్టి అన్ని వాహనాలు, ఏడ్ల బండ్లు తిరేగే విధంగా బాటను చేయాలని కోరుతున్నారు.బాట వేయకుండా కేవలంవర్షపు నీరు పోయేలాగ మాత్రమే ఒక కాలువగా మాత్రమే నిర్మాణం జరుగుతుంది. కావున వెంటనే భారత్ మాల హైవే కాంట్రాక్టర్ లు బ్రిడ్జి నిర్మాణం చేసి బాట చేయాలీని రైతుల తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# వడ్లు, కందులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మక్తల్, జనవరి 25, (జనంసాక్షి):** మార్కెట్ యార్డులో రైతులకు రాధా ట్రేడింగ్ కంపెనీ మారుతీ ట్రేడింగ్ కంపెనీ దుకాణాల్లో వడ్లు, కందులు కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గవినోల్ల రాధా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్లు క్వింటాల్‌కు 2365/-, కందులు క్వింటాల్‌కు రూ.6800/- ధర పలుకుతుందని అన్నారు. పక్క రాష్ట్ర అయిన కర్నాటకు వెళ్ళకుండా మఖ్తల్ మార్కెట్ యార్డులో కూడా క్రయ విక్రయాలు జరుగుతు న్నాయని అన్నారు. ముందు ముందు మరింతగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఆట స్థలం చదును కోసం సహాయం

◆ రేగోడ్ మండల యువ నాయకులు చెన్నయ గారి చక్రపాణి



**రేగోడ్, జనవరి 25, (జనంసాక్షి):** మండలకేంద్రం లోని రేగోడ్ మోడల్ స్కూల్ పీఈటీ ఉపాధ్యాయులు ఆటస్థలం చదును కోసం రేగోడ్ మండల యువ నాయకులు చక్రపాణిని సంప్రదించగా విద్యార్థులకు ఆటస్థలం అవసరం నిమిత్తం ఉపాద్యాయుల కోరిక మేరకు ఆటస్థలం చదునుకి సంబదించిన విషయమై చర్చించడం జరిగిందని చెన్నయ్యగారి చక్రపాణి తెలిపారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన చక్రపాణి తాను అందుబాటులో లేకున్నా తన వంతుగా 10000/- పది వేల రూపాయలు ప్రకటించి వెంటనే ఆయన తమ్ముడు ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు చెన్నయ గారి ఉపేంద్ర చక్రపాణి టీమ్ సభ్యులతో కలిసి ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా మోడల్ స్కూల్ ఉపాద్యాయులు చక్రపాణి టీం సభ్యులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ రేగోడ్ మండలానికి సంబంధించి ఏసమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని సహాయం చేయడానికి నేను అందుబాటులో లేకున్నా మా టీం ద్వారా సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని చెన్నయ్యగారి చక్రపాణి తెలిపారు.

# మహిళా సమస్యల సాధన కోసం కృషి చేయాలి : పిడి ఉమాదేవి




**వనపర్తి టౌన్, జనవరి 25, (జనంసాక్షి):** జిల్లాలో మహిళల సమస్యల సాధన కోసం కృషి చేయాలని డిఆర్డిఏ పిడి ఉమాదేవి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి డిఆర్‌డిఏ కార్యాలయంలో భారతీయ మహిళా సమాఖ్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలివివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమం అభివృద్ధికి పలు పథకాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగస్వాములు కావాలన్నారు. మహిళల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల రక్షణకై పోరాడాలన్నారు. మహిళలను గ్రామ ప్రాంతాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. మహిళల పురోగతికి ప్రభుత్వం పక్షాన తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణవేణి, గీత, వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష నాయకులు శ్రీదేవి, జ్యోతి, పద్మ, తాటిపాములదేవమ్మ, నీలమ్మ, సీపులి దేవమ్మ, కల్పన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# 29న జడ్చర్లకు మందకృష్ణ మాదిగ రాక



మిడ్జిల్, జనవరి 25, (జనంసాక్షి): జడ్చర్ల తాలూకా కేంద్రం చంద్ర గార్డెన్ లో జనవరి 29న జరిగే మాదిగల సన్నాక మహా ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల విజయవంతం చేయడంలో భాగంగా జడ్చర్లలో నిర్వహిస్తున్న సన్నాక మహా ప్రదర్శనను మాదిగలు మాదిగ ఉపకులాలు విజయవంతం చేయాలని కోరారు. మహా ప్రదర్శనకు వచ్చేవారు డప్పులను తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎస్‌పి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ, చిన్నయ్య వెంకటేష్, రాజు, వంశీ, ప్రశాంత్, అంజి పాల్గొన్నారు.

# ఆరోపణలు నిజమని తేలితే రాజీనామాకు సిద్ధం

◆ మదూర్ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**చిన్నశంకరంపేట, జనవరి 25, (జనంసాక్షి):** చిన్న శంకరంపేట మండలం మదూరు సహకార సంఘం విషయంలో తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఆరోపణలు నిజమని తెలిస్తే రాజీనామాకు సిద్ధమని మరో సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. మనపై కావాలనే కొందరు దుష్ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు. సంగం అభివృద్ధికి తన వంతుగా కృషి చేశానని రైతులకు కూడా అన్ని విధాలుగా సహకరించానని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకులకు తావివ్వకుండా కష్టపడి పనిచేశానని తెలిపారు. సహకార సంఘంలో ఉన్నంత అధికారులు విచారించి తప్పు చేసనట్లు నిరూపణ అయితే ఏ లాంటి శిక్షకైనా అవసరమైతే రాజీనామాకు కూడా సిద్ధమని తెలిపారు ఖాజాపూర్ గ్రామానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వచ్చిన సందర్భంగా కొందరు రైతులు చైర్మన్ ఫిర్యాదు చేయగా జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్‌కు ఫోన్ చేసి మైనంపల్లి హనుమంతరావు విచారణ జరిపించి శ్రీనివాస్ రెడ్డి తప్పు చేసినట్లు నిరూపణ జరుగుతే చర్యలు తీసుకోవాలని చూయించిన విషయం తెలిసిందే.

# 18 సంవత్సరాలు నిండిన వారు ఓటును నమోదు చేసుకోండి




**మిడ్జిల్, జనవరి 25, (జనంసాక్షి):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తాసిల్దార్ రాజు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తగా నమోదైన ఓటర్ల కు ఓటర్ గుర్తింపు కార్డులను అందించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవికాంత్, గిర్ధవర్ అంబిక, సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్, జూనియర్ అసిస్టెంట్‌లు నరసింహ, భాష, కృష్ణయ్య, వీఆర్ఏలు మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవపాడులో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు



**మానవపాడు, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ వహీదా ఖాతున్ అన్నారు. మానవపాడులో జాతీయ ఓటరు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఘనంగా సన్మానించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్,మండల విద్యాధికారి శివప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ధరణిషా, ఆర్ఐ గురురాజు, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, నాయకులు దామోదర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటుకు స్థలం పరిశీలన

◆ ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** నారాయణపేట పట్టణంలో శనివారం నూతన ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటు కొంకై స్థల పరిశీలన చేసిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ కుమార్ ఆర్టిఏ అధికారులు రెవెన్యూ అధికారులు కలిసి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్థలం ప్రజలకు అనువైనదని అధికారులు నిర్ణయించడం జరిగింది. త్వరలోనే ఇక్కడ ఆర్టిఏ కార్యాలయం నిర్మించి జిల్లా ప్రజలకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆయన అన్నారు.ఈ ఏర్పాటుకు ఎమ్మెల్యే చిట్టెం. పర్ణికా రెడ్డి నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థల పరిశీలన చేయడం జరిగింది అన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

**వనపర్తి, జనవరి 25,(జనంసాక్షి):** వాహనాలు నడిపే వారే కాకుండా పాదచారులు కూడా రోడ్డు నిబంధనలను విధిగా పాటించాలని వన పర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లంకల గోవర్ధన్ సాగర్ కోరారు. శనివారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ సురక్షితమైన రోడ్ల ప్రయాణం కోసం గ్రంథాలయ పాఠకుల్లో రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జనవరి 1 నుండి 31 జనవరి 2025 నిర్వహిస్తోందని తెలిపారు. వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది పాటించడం లేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో వన పర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ మనోజ్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ డెవెలప్ మెంట్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, లైబ్రేరియన్లు, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు




సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలు చేపట్టామన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు. జిలాల్లోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్‌ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ డిఆర్‌ఓ, భుజంగ రావు, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాహసిల్దార్ నవీన్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సీనియర్ సిటిజన్స్, వివిధ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు : తహసీల్దార్ వరలక్ష్మి



**వీపనగండ్ల, జనవరి 25, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తహసిల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రజల చేత ప్రమాణం చేయించారు. వారు మాట్లాడుతూ.. ఓటు అనే ఆయు ధాన్ని రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. 18 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, అంగన్వాడి ఉపాధ్యాయులు, తహసిల్దార్ కార్యాలయ పాల్గొన్నారు.

## ఆభయుడి బ్రహ్మోత్సవాలలో ఎంజెఆర్

**ఊర్కొండ, జనవరి 25, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని అభయుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ సహకరించాలని కోరారు. బిజెపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## బడి బయటి పిల్లల సర్వే నిర్వహిస్తున్నసిఆర్‌పిలు



106 మంది బడిబయటి విద్యార్థులను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో అత్యధికంగా ఇటుక బట్టీల వద్ద ఉన్నారని, ఈ సర్వే శని వారంతో ముగిసిందని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాళ్ల బండి పద్మయ్య మాట్లాడుచూ విద్యకు దూరంగా బడి ఈడు పిల్లలు ఎవరు కూడా చదువుకోకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వేలో భాగంగా గుర్తించిన బడిబయటి విద్యార్థుల ను దగ్గరలో ఉన్న పాఠశాలలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఒడిశా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి మన మండలంలో ఉన్న ఇ టుక బట్టీల వద్దకు పని చేయడానికి వచ్చిన వలస కార్మికుల పిల్లల కొరకు ఇటుక బట్టీలు ఉన్న ప్రాంతాలలోనే వర్క్ సైట్ పాఠశాలలను నెలకొల్పడం జరుగుతుందని తెలుపుతూ, అలాగే పాఠశాలల నిర్వహణకు ఇటుక బట్టీల యజమానులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో సీఆర్పీలు వెల్ది రాజేశం, మైథం రాజు, వేముల చంద్రమౌళి, బండి రాజు, బోయిని సంపత్, ఆకారపు నిర్మల, బుర్ర శ్రీనివాస్, ఉరుమడ్ల వంశీధర్‌లు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు కానున్న నాలుగు సంక్షేమ పథకాలను

◆ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను వనపర్తి జిల్లాలో జనవరి 26న పండగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి పథకాల ప్రారంభ ఏర్పాట్లపై అన్ని మండలాల ప్రత్యేకధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపిఓలు, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని ప్రతి మండలంలోని ఒక గ్రామంలో జనవరి 26 న మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభించేందుకు ఘనమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపివోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందచేసిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల నడిగడ్డ, జనవరి 25, (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తు అనారోగ్యం కారణం వల్ల మరణించిన వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, కౌన్సిలర్ గంజిపేట శంకర్ చేతుల మీదుగా మహేష్, పరుశరాముడికి కారుణ్య నియామక ప్రత్రాలను అందజేయడం జరిగింది. గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇషాక్, జనార్దన్ రెడ్డి, బొట్టు సుధాకర్, క్రాంతి, జవాన్ పాండు పాల్గొన్నారు.



## వాడి వేడిగా సదాశివపేట పురపాలక సంఘం చివరి సర్వసభ సమావేశం



**సదాశివపేట, జనవరి 25, (జనంసాక్షి):** పురపాలక సంఘం కౌన్సిల్ సర్వసభ సమావేశం కౌన్సిల్ సభ్యుల వాగ్దానాల నడుమ వాడి వేడిగా సాగింది. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ అపర్ణ శివ రాజ్ పాటిల్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశం ఎజెండాలో పొందుపరిచిన అంశాలపై చర్చ సాగింది. సమావేశం ప్రారంభం కాగానే ఎంకేపల్లి రోడ్‌లో ఉన్న డంపింగ్ యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో, సిద్దాపూర్ సర్వేనెంబర్ 260లో డంపింగ్ యార్డ్ మార్చుటకు ప్రతిపాదించిన అంశాన్ని పలువురు కౌన్సిలర్‌లు అభ్యంతరం తెలపడంతో, పొందుపరిచిన అంశాన్ని ఎజెండా నుంచి తొలగించారు. అనంతరం 3వ వార్డ్ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ మాట్లాడుతూ తమ వార్డు హరిజనవాడను అంబేద్కర్ కాలనీ గా మార్చాలని కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపిన వినతి పత్రాన్ని చైర్మన్ కు అందజేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వెంటనే కుక్కల తొలగించుటకు, తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి సిపిఎం మహాసభకు బయలుదేరిన సిపిఎం పార్టీ శ్రేణులు



**వీపనగండ్ల, జనవరి 25, (జనంసాక్షి):** సంగారెడ్డిలో నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి సంఘటితంగా సిపిఎం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల కోసం నిరంతరం ప్రజల ముందు ఉండి నిలబడే పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వాల పైన పోరాటం, ఉద్యమ పార్టీ సిపిఎం అని ప్రజలు తమ మనసులో ముద్ర వేసుకున్న పార్టీ సిపిఎం అని అన్నారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్ర మహాసభలో దిశా నిర్దేశం చేసే నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తామని తెలిపారు. సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సి. హెచ్ వెంకటయ్య, జక్కుల ఆశన్న, డి. మురళి, ఆది, రామకృష్ణ, వెంకటేష్, వెంకన్న గౌడ్, నక్క ఈశ్వర్, మాందాపురం నరసింహ, ప్రభు టైలర్, తిరుపతయ్య, నవీన్, నంసింహ, రాముడు తదితరులు బహిరంగ సభకు హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**మక్తల్, జనవరి 25, (జనంసాక్షి):** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నూటికి నూరు శాతం ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మక్తల్ తహసీల్దార్ సతీష్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వివిధ పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని సరైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కుతోనే బంగారు భవిత అన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎంఈఓ అనిల్ గౌడ్, వివిధ పాఠశాల, కళాశాల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంత అవసరం

- అపరిచితులు ఫోన్ చేసి పోలీసు అధికారులం అంటే నమ్మరాదు
- ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించండి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 25, (జనంసాక్షి):** సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యమని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. పటాన్ చెర్వు సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బాలాజీ ఫంక్షన్ హాల్ అమీన్ పూర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రంలో విద్యార్థులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్నాయని, సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరని, డిజిటల్ అరెస్ట్ అని చేసే కాల్స్ ను నమ్మరాదని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్) 48 గంటలలోపు 1930కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (%https://www.cybercrime.gov.in%) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత జీవితాలను పాడు చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలను వినియోగించడం మన దేశంలో నిషేదించడం జరిగిందని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డియస్పి వేణుగోపాల్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ పి. నరేష్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలూ నాయక్ వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, అమీన్ పూర్ పట్టణ యువత పాల్గొన్నారు.

# కోర్టు దిక్కరణకు పాల్పడిన సబ్‌రిజిస్టర్‌పై చర్యలు తీసుకోవాలి




**సిద్దిపేట బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** కోర్టు దిక్కహరణకు పాల్పడిన సిద్దిపేట సబ్‌రిజిస్టర్‌పై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివచంద్రం డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులతో కలసి మాట్లాడారు. కోర్టు పరిధిలో ఉండి సివిల్ దావ నడుస్తున్న సిద్దిపేట పొన్నాల లో గల సర్వే నెంబర్ లు 174,175,54,55 ఉన్నభూమిని అమ్మకూడదన్న కోర్టు ఆర్డర్‌ను దిక్కరించి చట్టవిరుద్దంగా ఇతరలకు రెసజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ విషయమై సహ చట్టం ప్రకారం ఫైల్ వివరాలు, రికార్డు తనిఖీలకు అనుమతి అడిగిన ఇవ్వకుండా సహ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూన్నారని మండిపడ్డారు. కోర్టు కంటెమ్ట్ కింద సిద్దిపేట సబ్ రెసస్టార్‌పై చర్యలు తీస్కోవాలన్నారు. ఈ విషయంపై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. న్యాయస్థానం ఆర్డర్‌ను పేడ చెవిన పెట్టి ఇష్టనుశారంగా భూములను రిజిస్ట్రేషన్ చేయడం, సహ చట్టం ప్రకారం అడిగిన సమాచారం ఉద్దేశ్య పూర్వకంగా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీసీ ఆర్ సెంట్రల్ కమిటీ సభ్యులు సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతో ప్రజాస్వామ్య భారత్‌ను పటిష్ట పరచండి

- తాసిల్దార్ మమ్మద్ గఫర్ మియా



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన భారతీయ పౌరులు ఓటరుగా నమోదు కావాలనేది ఎన్నికల సంఘం అభిమతం అని కొల్చారం తహసిల్దార్ మహ్మద్ గఫర్ మియా అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు."భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై స్థిరమైన విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరియు స్వేచ్ఛా, న్యాయమైన, శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మరియు మతం, జాతి, కులం, కమ్యూనిటీ, భాష లేదా ఏదైనా ప్రేరేపణల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేయండి". అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా కుల, మత, లింగ, వర్గ భేదాలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య భారతదేశాన్ని పటిష్ట పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, గిర్దావర్ ప్రభాకర్, ఏఎస్ఐ వాని, పోలీస్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన్ గుప్తా ఆర్థిక సాయం అందజేత



**శివ్వంపేట, జనవరి 25, (జనంసాక్షి):** శివంపేట మండలం బొజ్య తాండ గ్రామ పంచాయతీ పరిధికి చెందిన జెమిని గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన విషయాన్ని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు పులిమామిడి నవీన్ గుప్తా శనివారం కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపాదనలో కొంత భాగాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలకు వినియోగించినప్పుడే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. ఈ సమయంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**శివ్వంపేట, జనవరి 25, (జనంసాక్షి):** జాతీయ ఓటర్ దినోత్సవం పరిష్కరించుకొని మండల పరిధిలోనీ వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివంపేటలో వివిధ పాఠశాల చెందిన విద్యార్థులు, పలు శాఖల మండల సాయి అధికారులు గ్రామంలోని ప్రధాన వీధుల ఉండగా ర్యాలీ నిర్వహించి, తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఓటర్ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కమలాద్రి, స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పదని దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ఉప తహసిల్దార్ షఫీయోద్దీన్, ఎంఈఓ బుచ్చానాయక్, ఆర్ఐ కిషన్‌లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని విపత్తు అవగాహన అవసరం



**మునిపల్లి, జనవరి 25, (జనంసాక్షి):** అగ్ని విపత్తుపై అవగాహన కల్గి ఉండాలని సదాశివపేట అగ్నిమాపక స్టేషన్ అధికారి బిక్షపతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం నాడు మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంట గ్యాస్ సిలిండర్ పేలుడు, విద్యుత్, పెట్రోల్, డీజిల్ మంటలను ఎలా ఎదుర్కోవాలో ప్రదర్శన ద్వారా వివరించారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తిని సి.పి.ఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్ ప్లాజా ప్రాజెక్టు హెడ్ రాజేష్ విచారి, అగ్నిమపక శాఖా సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

# గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా సిద్దిరాములు

➤ అబ్కారీ ఎస్ఐని కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



**చేర్యాల, జనవరి 25, (జనంసాక్షి):** చేర్యాల పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా వచ్చిమడ్ల సిద్దిరాములు గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఉపాధ్యాక్షులుగా అంబటి గోపి, కోశాధికారి కూరెళ్ళ యాదగిరి, కార్యదర్శి గుడాల ఐలయ్య, మెంబర్లుగా పచ్చిమడ్ల సత్యనారాయణ, బొమ్మ కంటి మల్లేశం, కెక్కెర్ల సత్యనారాయణ, నాగిళ్ళ కనకలక్ష్మి, పచ్చిమడ్ల యాదమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన సంఘం ప్రతినిధులు శనివారం ఆబ్కారీ ఎస్.ఐ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు అంబాల బుచ్చిరాములు, పచ్చిమడ్ల వెంకటయ్య, ఆకుల శివయ్య, నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఫోటో గ్రాఫర్ ఎన్నికలు ఏకగ్రీవం



**చిన్నశంకరంపేట, జనవరి 25, (జనంసాక్షి):** చిన్న శంకరంపేట్మండలంలో నూతన ఫోటో, వీడియో గ్రాఫర్ సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన నిద్రబోయిన స్వామి ఉప అధ్యక్షుడిగా దూడ దయాకర్ ప్రధాన కార్య దర్శిగా కొమరెల్లి మల్లేశం గౌడ్ క్యాషియర్‌గా గుండు సిద్దిరాములు, దాత్రిక నాగరాజులను ఈ రోజు ఎన్నుకోవడం జరిగింది.

# కేంద్ర మంత్రిని కలిసిన బంజారా సేవాలాల్ సంఘం నాయకులు



**టేక్మాల్, జనవరి 25, (జనంసాక్షి):** బంజారా సేవాలాల్ సంఘ నాయకులు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు రోజుగా ప్రకటించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రితో మాట్లాడి సెలవు రోజుగా ప్రకటించే విధంగా కృషి చేస్తానని మంత్రి అన్నారు. బంజారా సంఘం నాయకులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘ మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, బిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్, రాజు నాయక్, శుభాష్, జాదవ్ రెడ్యా నాయక్, మోహన్ నాయక్, శ్రీనివాస్ చౌహాన్ పాల్గొన్నారు.

## బాలికలను సంరక్షించడం సామాజిక బాధ్యత ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నేతలు



**వనపర్తి టౌన్, జనవరి 25, (జనంసాక్షి):** బాలికలను సంరక్షించటం విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తు అందించటం సామాజిక బాధ్యతగా భావించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా ఆఫీసులో కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మన వ్యవస్థలో మగ పిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ అనే అభిప్రాయం ఉందని తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.మగ పిల్లలతో సమానంగా అన్ని వృత్తుల్లో ఉద్యోగాల్లో ఆడపిల్లలు సత్తా చాటుతున్నారు. వంట ఇంటి నుంచి అంతరిక్షం వెళ్లే దాకా మహిళలు ఎదిగారన్నారు. నాయకులు కళావతమ్మ, జయమ్మ, భూమిక, శిరీష, జయశ్రీ, పద్మ, జ్యోతి,దేవమ్మ, నీలమ్మ పాల్గొన్నారు.

## అహింసా మార్గంలోనే ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** అహింసా మార్గంలోనే ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని యానగుంది మాణిక్య గిరి పుణ్య క్షేత్ర స్వామి శ్రీ శివానంద తెలిపారు. హిందూ ఐక్య వేదిక నేతృత్వంలో విశ్వహిందూ పరిషత్-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి శివానంద స్వామీజీ ముఖ్య వక్తగా హాజరై భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత మన అందరిపై ఉందని అన్నారు. నారాయణ పేట ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతుందని, రామ రాజ్యం రాబోతుందని మానికేశ్వరి మాత ప్రబోధించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలోహిందూ ఐక్యవేదిక కన్వీనర్ డా. రాంబాబు, ఆర్.ఎస్.ఎస్. నగర సంఘ చాలక్ డా.మదన్ మోహన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులు కన్న శివకుమార్, బజరంగ్దళ్ కార్యదర్శి శ్రవణ్, గొడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం



**పాపన్నపేట, జనవరి 25, (జనంసాక్షి):** ప్రతి ఓటరు ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పాపన్నపేటలో ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ప్రతి పౌరుడు తమ బాధ్యతగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు.అందరికీ సమానంగా ఓటు హక్కు ఉందని అన్నారు. ఇందులో భాగంగా ఏఎస్ఐ సంగన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఓటరుల చేతిలో ఉంది

◆ జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జనవరి 25, (జనంసాక్షి):** దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాంప్లెక్స్ నుండి కృష్ణవేణి చౌక్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే , ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో బొమ్మలుగా ఆడపిల్లల విక్రయం

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** పసిపిల్లల విక్రయాలు.. తరచూ ఏదో ఒకచోట వెలుగు చూస్తూనే ఉన్నాయి. కఠిన చట్టాలు ఉన్నాయని అంతా భావిస్తున్నా అంగట్లో బొమ్మలను అమ్ము తున్నట్టుగా చిన్నపిల్లలను అమ్ముతున్నారు కొంతమంది. కనీసం పాలు కూడా మరువని చిన్నారులను కూడా అమ్ముతున్నారంటే దౌర్భాగ్యం ఏంటో అర్థమవుతుంది. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం రేణుక అనే మహిళ నెల రోజుల క్రితం తన నాలుగేళ్ల కూతురుతో పాటు మూడు నెల వయసున్న పసి గుడ్డును సైతం అమ్ముకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే కొల్చారం ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం చంద్రయ్య కూతురు గడ్డం రేణుక వివాహం కాకుండానే ముగ్గురు పిల్లలకు తల్లి అయింది. మొదటి సంతానం మగ కాగా... రెండు, మూడవ సంతానంలో ఆడపిల్లలు జన్మించారు. నెల రోజుల క్రితం పూర్వ నిజామాబాద్ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి కొల్చారం గ్రామానికి రాగా అతనితో పరిచయం ఏర్పడి తన ముగ్గురు పిల్లలతో పాటు ఆమె వెళ్లిపోయింది. పరిచయమైన వ్యక్తి, రేణుక కలిసి నాలుగేళ్ల కూతురుతో పాటు, పాలు తాగుతున్న మూడు నెలల పసి గుడ్డును సైతం ఓ మధ్యవర్తి ద్వారా 60 వేల రూపాయలకు అమ్ముకున్నారు. మొదటి సంతానం ఆయన మగ పిల్లవాణ్ణి అమ్మేందుకు కూడా సిద్ధం కాగా, తాను బిచ్చమెత్తుకుని అయినా బతుకుతా... నన్ను మాత్రం అమ్మ వద్దంటూ ఏడ్చి తప్పించుకొని వచ్చాడు. నెల రోజుల క్రితమే వెళ్లిపోయిన రేణుక శుక్రవారం రాత్రి తమ కాలనీ కి రాగా, పిల్లలు కనిపించకపోవడంతో కాలనీ వాసులు ఆరా తీశారు. దాంతో అసలు విషయం బయటకు పొక్కింది. ఈ విషయమై కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్‌ను వివరణ కోరగా, తమకు ఫిర్యాదు వచ్చింది వాస్తవమే కానీ... విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## నేడు రాజిరెడ్డి చేతుల మీదుగా నాలుగు గ్యారంటీలు పంపిణీ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల మల్లేశం గౌడ్ తెలిపారు. అలాగే మధ్యాహ్నం ఒకటి గంటలకు ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల్లో నాలుగు గ్యారెంటీలను అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అందరు కూడా తప్పకుండా పాల్గొని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సేవ చేసే లీడర్లకు ప్రజల గుండెల్లో స్థానం ఉంటుంది



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 25, (జనంసాక్షి):** ఉద్యోగులకు మాత్రమే రిటైర్మెంట్ ఉంటుందని, ప్రజలకు సేవ చేసే పొలిటికల్ లీడర్స్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శనివారం రోజున మెదక్ మున్సిపల్ అభినందన వీడ్కోలు సమావేశం భావోద్వేగాల మధ్య అట్టహాసంగా ముగిసింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఐదెండ్ల పాటు పట్టణాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. రెండేళ్లు కరోనాతోనే గడిచిపోయిందన్నారు. పారిశుధ్య నివారణలో కార్మికుల కృషి ఎనలేనిదని అయన కొనియాడారు. అందరి సహకారంతో మెదక్ మున్సిపాలిటీకి పలు అవార్డులు వచ్చాయన్నారు. కౌన్సిల్ పదవి ముగిసిన కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉండి వారి మన్నలను పొందాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందరికి చూసే బృహత్తర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ కృషితో మెదక్ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తనవంతు కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లను సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కిషోర్, రాగి వనజ, సులోచన, బట్టి లలిత, సుంకయ్య, మమతా, లక్ష్మీనారాయణ గౌడ్, వసంత్ రాజ్, జయరాజు, శమిసున్నిస్సా బేగం, గంగాధర్, అవారి శేఖర్, లింగం, సమీ పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువ ఓటర్ల చేతుల్లోనే

◆ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 25, (జనంసాక్షి)** దేశ భవిష్యత్తు యువ ఓటర్ల చేతుల్లోనే ఉన్నందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శనివారం సంగారెడ్డి జిల్లా ఐసీసీ ఆడిటోరియంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని (మన ఓటు-మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్) ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. కొత్త ఓటర్ నమోదుకు మీ పరిధిలోని బూత్ లెవెల్ అధికారి,తహసీల్దార్ కార్యాలయము, ఎన్నికలసంఘం ఆన్లైన్ పోర్టల్‌లలో ఫారం 6 ద్వారా నమోదుచేసుకోవచ్చునని తెలిపారు.అనంతరం ఉద్యోగులు, విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురస్కరించుకొని వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ యువతను తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రేరేపించారు. రాజ్యాంగబద్ధంగా భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డిఆర్ఓ పద్మజారాణి, పిడి డీఆర్డీఏ జ్యోతి, డిఏఓ శివ ప్రసాద, జియం డిఐసి తుల్జానాయక్, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, ఏవో పరమేష్, ఎన్నికల విభాగ సూపరెంటెండెంట్ ఆంథోనీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.